


తిరుపతి డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి బదిలీ



ప్రజాశక్తి -తిరుపతి టౌన్ / సూళ్లూరుపేట అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా త్వరలో షెడ్యూల్ వెలువడనున్న నేపథ్యంలో తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి బదిలీ అయ్యారు. అమలాపురం అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ వైస్‌చైర్మన్‌గా ఉన్న ఎన్.అమరయ్య ఈ స్థానానికి రానున్నారు. నాలుగున్నర సంవత్సరాలుగా పనిచేస్తున్న చంద్రమౌళీశ్వర్ రెడ్డిని మంగళగిరిలో మెప్మా అసిస్టెంట్ డైరెక్టర్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్‌లో అడిషనల్ కమిషనర్ పోస్టు గత కొన్ని నెలల గా ఖాళీగా ఉంది. కమిషనర్ హరిత కూడా ఎన్నికల బదిలీల్లో భాగంగా బదిలీ కానున్నారు. సూళ్లూరుపేట మున్సిపల్ కమిషనర్ నరేంద్ర కుమార్‌ను నెల్లూరు కార్పొరేషన్ సూపరింటెండెంట్‌గా నియమించారు. రాయచోటి కమిషనర్ గా ఉన్న గంగా ప్రసాద్ ను సూళ్లూరుపేట కు బదిలీ చేశారు. అలాగే నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ప్రకాశం జిల్లా గిద్దలూరు కమిషనర్ గా బదిలీ అయ్యారు.నూతన కమిషనర్ గా జనార్దన్ రెడ్డిని నియమించారు.

మురిసిన త్రివర్ణం

జిల్లావ్యాప్తంగా త్రివర్ణపతాక రెపరెపలు

వేడుకగా రిపబ్లిక్‌డే



వెరిటాస్ సైనిక పాఠశాలలో



ప్రజాశక్తి - తిరుపతి టౌన్, తిరుపతి సిటీ, యంత్రాంగం 75వ గణతంత్ర వేడుకలు జిల్లావ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రభుత్వ, ప్రైవేట్ స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ, టిటిడి సంస్థల్లో త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ఉత్తమ సేవలు అందించిన అధికారులను, సిబ్బందిని ప్రశంసాపత్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించారు.

ఈ స్వేచ్ఛ అంబేద్కర్ పుణ్యమే : పిసి రాయల్



నేడు ప్రజలు స్వేచ్ఛాజీవులుగా ఉన్నారంటే అందుకు ప్రధాన కారణం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని కస్తూర్బా గాంధీ కేంద్ర కమిటీ చైర్మన్ పిసి రాయల్ తెలిపారు. గాంధీరోడ్డులోని ఆ సంస్థ కార్యాలయం వద్ద జెండా వందనం చేసి, గాంధీ చిత్రపటానికి నివాళి అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులు దేశానికి స్వాతంత్ర్యాన్ని తెచ్చిపెడితే, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని దేశానికి అందించారన్నారు. దేశంలోని పౌరులందరికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ, న్యాయాన్ని చేకూర్చారని, వ్యక్తి గౌరవాన్ని, జాతీయ సమైక్యతను కాపాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రుద్రరాజు శ్రీదేవి, బండి మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.



ఎస్‌పిడిసిఎల్‌లో.... సంస్థ సిఎండి సంతోషరావు జాతీయ జెండా ఎగురవేసి, వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విద్యుత్ సర్వీసుల మంజూరుకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిజిఎంలు రమణాదేవి, వరకుమార్, సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

స్విమ్స్‌లో.... మైదానంలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవాన్ని డైరెక్టర్ డాక్టరు ఆర్‌వి.కుమార్ ముఖ్యఅతిథిగా హాజరై జెండా వందనం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టరు రామ్, డాక్టరు కోటిరెడ్డి, ప్రజావతి పాల్గొన్నారు.



రుయాలో.... ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టరు రవిప్రభు జెండా వందనం చేసి, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసపత్రాలను అందజేశారు.

ఆర్‌టిసిలో.... ఏపిఎస్ ఆర్‌టిసిలో జిల్లా ప్రజారవాణాధికారి కార్యాలయంలో డిపివో టి.చెంగల్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. డిప్యూటీ సిటిఎం మధుసూదనరావు పాల్గొన్నారు.

త్యాగమూర్తులను స్మరించుకుందాం : మేయర్ శిరీష దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన త్యాగమూర్తులను స్మరించుకుందాం అని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ హరిత జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొన్నారు. రాజ్యాంగ రూపకర్తలను స్మరించుకోవాలన్నారు. కార్పొరేటర్ ఆంజనేయులు, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, ఎంఇలు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

తుడలో.. తుడ కార్యాలయంలో చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఆవిష్కరించారు. వీసీ హరికృష్ణ, సెక్రటరీ వెంకట నారాయణ, ఎస్ఇ వరదారెడ్డి, ఈఈ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో.... నగరపాలక ప్రాథమిక పాఠశాల , పట్నూలు వీధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ప్రధానోపాధ్యాయులు, తిరుపతి లయన్స్ క్లబ్ అధ్యక్షులు బి .మునికృష్ణ నాయుడు, కెనరా బ్యాంక్ తిరుపతి డివిజనల్ మేనేజర్ సువర్ణ కృష్ణ హాజరయ్యారు.

వాకర్స్ ఆధ్వర్యంలో.... కరకంబాడి రోడ్డులోని వినాయకసాగర్ వద్ద వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ ఆర్కాట్ కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో గణతంత్ర వేడుక జరిగింది.

టాస్క్ ఫోర్సులో గణతంత్ర దినోత్సవం
ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) తిరుపతి నగర పరిధిలోని ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు కార్యాలయంలో టాస్క్‌ఫోర్స్ ఎస్పీ శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. డీఎస్పీలు మురళీధర్, చెంచు బాబు, సిఐలు శ్రీనివాస్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.


– తొట్టంబేడు మండలం దిగువ సాంబయ్యపాళెం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు భరతమాత, గాంధీ, ఝాన్సీలక్ష్మీబాయి వేషధారణలతో అలరించారు. విద్యాకమిటీ ఛైర్మన్ దేవేశ్, సిబ్బంది మాధవి, మోహన్, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

– పెళ్లకూరులో తహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ రమయ్య జెండావిష్కరణ చేశారు. విఆర్ఓ మోబీనా, సర్వేయర్ సుదర్శనమ్మ, ఆర్ఐ సంతోష్‌బాబు, విఆర్ఏ కృష్ణయ్యను సత్కరించారు.

రామచంద్రాపురంలో..



బ్రిటీష్‌వారి బానిస సంకెళ్ల నుంచి భారతదేశానికి విముక్తి కల్పించిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం ప్రతి భారతీయుని బాధ్యతని హిరా మదరసా మేనేజర్ మొగల్ అబ్దుల్ అజీజ్ అన్నారు. తొండవాడ సమీపంలోని హిరా మదరసాలో ప్రిన్సిపాల్ షేక్ ముబారక్‌జాన్ పాల్గొన్నారు.ఎ.రంగంపేటలోని మోహన్‌బాబు యూనివర్సిటీలోనూ జరిగింది. రామచంద్రాపురం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి.చిన్న వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ శ్రీనివాసులు, ఎస్ఐ గిరిబాబు, సెవన్‌హిల్స్ ఫార్మసీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.నిరంజన్‌బాబు, రామాపురంలోని వెరిటాస్ సైనిక్ పాఠశాలలో అధినేత శేషారెడ్డి జెండావిష్కరణ చేశారు. తహశీల్దార్ కార్యాలయంలో శిరీష పాల్గొన్నారు.



'వెంకటరమణ' ఆస్పత్రికి పురస్కారం



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) ఉత్తమ వైయస్సార్ ఆరోగ్యశ్రీ హాస్పిటల్‌గా తిరుపతి నగర పరిధిలోని వెంకటరమణ హార్ట్ అండ్ మెటర్నిటీ హాస్పిటల్ ఎంపికైంది. ఈ మేరకు ఫరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి వెంకటరమణ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ సి. వెంకటరమణకు ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జెసి శుభం బన్సాల్, ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి, వెంకటరమణ హాస్పిటల్ ఎండి ఆర్. నిరుపమ పాల్గొన్నారు.

మెరిట్ విద్యార్థులకు స్కాలర్‌షిప్



ప్రజాశక్తి - గూడూరు టౌన్ ప్రముఖ ఆడిటర్ పూర్ణచంద్రరావు శుక్రవారం గూడూరు పట్టణంలోని జడ్పీ బాయ్స్. జడ్పీ గర్ల్స్ పాఠశాలలలో చదువుతున్న 8, 9, 10 తరగతుల్లో ఇంగ్లీషు, మ్యాథమెటిక్స్ లలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు స్కాలర్షిప్లను ప్రదానం చేశారు. హెచ్ఎం ఎస్ మాధవ్ లత పాల్గొన్నారు.

భాష్యంలో ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్

తిరుపతి సిటి స్థానిక న్యూ బాలాజీ కాలనీలో ఉన్న భాష్యం పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ పురస్కరించుకొని జోనల్ ఇన్చార్జి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఇంట్రా జోనల్ స్పార్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేయర్ డాక్టర్ శిరీషా, రుయా హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టరు సుబ్బారావు, ఆచార్య ఛారిటబుల్ ట్రస్ట్ పౌండర్ డాక్టరు మధుసూదన్ రావు విచ్చేశారు.

నల్ల చట్టాలను రద్దు చేయండి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి వ్యవసాయ నల్ల చట్టాల రద్దుకు పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలంటూ కార్మిక, కర్షక సంఘాల నాయకులు గళమెత్తారు. గణతంత్ర దినోత్సవం నాడు నాగలి భుజాన కెత్తి పురవీధుల్లో మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించారు. అఖిల భారత కార్మిక, రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీకి ముఖ్య అతిథులుగా హాజరైన ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి జనార్దన్, హేమలత సంయుక్తంగా మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తామని పార్లమెంటు సాక్షిగా ప్రకటించి ఏడాది కాలం గడిచిపోతున్నా ఇప్పటివరకు ఆ ఊసే ఎత్తలేదని మండిపడ్డారు. వ్యవసాయంలో కార్పొరేట్ విధానానికి మోడీ ప్రభుత్వం ఎర్ర తివాచీ పరుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఫిబ్రవరి 16న భారత్ బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రామానాయుడు, నాయకులు అంగేరి పుల్లయ్య, జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, సంక్రాంతి వెంకటయ్య, నాగరాజు, రంగయ్య, ఏఐటీయూసీ నాయకులు కత్తి ధర్మయ్య, బాలగురవయ్య పాల్గొన్నారు.





ఏర్పేడు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటి)లో ముఖ్య అతిథి కెఎన్ సత్యనారాయణ

గగన శోధనలో వికసిత భారత్ : వీసీ



క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని స్టేడియంలో 75 వ గణతంత్రదిన వేడుకలకు ఉపకులపతి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్న భారతదేశం వికసిత భారత్ గా ముందుకు సాగుతుందన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ప్రపంచంలో మూడవ స్థానాన్ని, చంద్రునిపై అన్వేషణలు జరపడంలో నాల్గవ స్థానాన్ని కైవసం చేసుకోవడం గొప్ప ప్రజాస్వామిక బలం అన్నారు. యస్వీయూలో ఫ్రూట్ ప్రాసెసింగ్ యూనిట్ ,నీలిట్ కేంద్రం , ఎం. యస్ . డేటాసైన్స్ , స్టార్టప్ లు వంటివి బోధన , పరిశోధన రంగాల్లో ప్రగతి దిశగా తీసుకెళ్లబోతున్న సంకేతాలని అన్నారు. ఈ వేడుకల్లో రిజిస్ట్రార్ మహమ్మద్ హుస్సేన్ పాల్గొన్నారు.

– శ్రీ పద్మావతి మహిళా విశ్వ విద్యాలయంలో వీసీ ప్రొఫెసర్ డి.భారతి, రిజిస్ట్రార్ ఎన్.రజిని, డీన్ ఆఫ్ సైన్సెస్ ప్రొఫెసర్ సుజాతమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ గంగాభవాని హాజరయ్యారు.

– వ్యవసాయ కళాశాలలో వాతావరణ మార్పులపై మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉందని అసోసియేట్ ఇన్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి అన్నారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ వెంకటేశ్వర వ్యవసాయ కళాశాలలో జాతీయ జెండాను వ్యవసాయ కళాశాల అసోసియేట్ డాక్టర్ జి. ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు.

–శ్రీ వేంకటేశ్వర వేద విశ్వ విద్యాలయంలో ఉపకులపతి ఆచార్య రాణీ సదాశివమూర్తి, సాహిత్య విభాగం ఆచార్యులు ఆచార్య చక్రవర్తుల రంగనాథన్ హాజరయ్యారు.

– శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మహదేవమ్మ అధ్యక్షతన జరిగింది. ఎన్ని అసమానతలు ఉన్నా మానవహక్కుల ద్వారా అందుబాటులో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు.

– ఎస్వీ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సి.ప్రకాష్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. శ్రీ పద్మావతి మహిళా జూనియర్ కళాశాలలో డాక్టర్ సి.భువనేశ్వరి పాల్గొన్నారు.



ప్రశంసాపత్రాలను అందిస్తున్న టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ఎవి ధర్మారెడ్డి

టిటిడి ఆధ్వర్యంలో... పరిపాలనా భవనం పరేడ్ మైదానంలో టిటిడి ఈవో ఎవి ధర్మారెడ్డి జెండాను ఎగురవేశారు. ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విధుల్లో ఉత్తమ సేవలు అందించిన 39 మంది అధికారులకు, 264 మంది ఉద్యోగులకు, స్విమ్స్‌లో ఇద్దరికి, ఎస్‌విబిసిలో ఏడుగురికి ఐదు గ్రాముల శ్రీవారి వెండి డాలర్, ప్రశంసాపత్రాలను అందజేశారు. జేఈవోలు సదాభార్గవి, వీరబ్రహ్మం, సివిఎస్‌ఒ నరసింహ కిషోర్, ఎఫ్‌ఎ అండ్ సిఎఒ బాలాజీ, ఎవిఎస్‌ఒ సతీష్‌కుమార్ కమాండర్‌గా వ్యవహరించారు. సిఇ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

టిటిడి 'వివక్ష'పై ... విసిగి...ఒళ్లుమండి..

మూడేళ్లుగా 'రిలేదీక్ష'ల్లో అటవీ కార్మికులు

నేటినుంచి కందారపు మురళి నేతృత్వంలో నిరాహారదీక్ష

జూనియర్లకు పట్టం కట్టి సీనియర్ల పొట్ట కొడుతున్న వైనం.. పాలకమండలి తీర్మానాలు, హైకోర్టు ఆదేశాలూ బేఖాతర్ ...అమలుకు నోచుకోని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ.. దశాబ్దాల తరబడి వివక్షతో మగ్గుతున్న అటవీకార్మికులు... న్యాయం కోసం మూడేళ్లుగా సా...గిన రిలే దీక్షలతో విసిగిన వైనం... నేటి నుంచి కందారపు మురళి ఆధ్వర్యంలో నిరవధిక దీక్షలు...



ప్రజాశక్తి - తిరుపతి

వారంతా... తిరుమల తిరుపతి దేవస్థానానికి దశాబ్దాల తరబడి సేవలందిస్తున్న చిరుద్యోగులు మాత్రమే కాదు... భారత సైన్యం సైతం హెలికాప్టర్లతోనూ మంటలార్పలేక చేతులెత్తేసినా.. తిరుమల శేషాచలం అడవుల్లో ఉత్తచేతులతో 'ఖాండవ దహనాలను' సైతం అడ్డుకున్న సాహసికులు. అంతకు మించిన నేర్పరులు. తిరుమల– తిరుపతి గిరుల్లో తమ నైపుణ్యంతో పచ్చదనాన్ని పరిచి, యాత్రికుల్లో ఆహ్లాదాన్ని నింపి, టిటిడికి అంతర్జాతీయ ఖ్యాతితో పాటు ఎన్నో అవార్డులూ, రివార్డులనూ తీసుకొచ్చిన అటవీకార్మికులు. ఇలా శ్రీవారినే నమ్ముకుని దశాబ్దాల తరబడి ఎంతో నిబద్ధతతో, నిజాయితీతో పనిచేస్తున్న వారి చిత్తశుద్ధిని గుర్తించాల్సిన టిటిడి యాజమాన్యం వీరిపై వివక్షతో కక్షపూరితంగా వ్యవరిస్తుండటం తీవ్ర దుమారాన్ని రేపుతోంది. నిత్యం ధర్మాన్ని వల్లించే టిటిడిలో మూడు దశాబ్దాలుగా పనిచేస్తున్న సీనియర్ కార్మికులను పక్కనపెట్టి, జూనియర్లను రెగ్యులర్ చేసి సాగిస్తున్న అ'ధర్మ' పాలనపై 3 సంవత్సరాల 2 నెలలుగా కార్మికులు రిలేదీక్షల్ని కొనసాగించప్పటికీ అటు ప్రభుత్వంలోనూ, ఇటు టిటిడి యాజమాన్యంలోనూ స్పందన కరువవ్వడం విస్మయాన్ని కలిగిస్తోంది. ' నేను విన్నాను...నేను ఉన్నాను.. మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోపు మీ సమస్యలు పరిష్కరిస్తా...నన్ను నమ్మండి ' అంటూ హామీ ఇచ్చిన అప్పటి ప్రతిపక్షనేత, ఇప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హామీ నీటిమూటగానే మిగిలింది. మరోవైపు గతంలో కార్మికులకు అనుకూలంగా టిటిడి పాలకమండలి చేసిన తీర్మానాలను బుట్టదాఖలు చేయడం, ఇంకోవైపు స్వయానా రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పులనూ బేఖాతరు చేస్తూనే ఉన్నారు. కార్మికులకు న్యాయం చేయాలని మాజీ టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, ప్రస్తుత ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఈవో ధర్మారెడ్డి, పాలకమండలి పెద్దలకు పలుమార్లు చేసిన అభ్యర్థనలు, విన్నపాలు, విజ్ఞప్తులనీ పట్టించుకోకపోవడంతో నేటి నుంచి సిఐటియు నేతృత్వంలో పెద్దఎత్తున నిరవధిక దీక్షల్ని చేపట్టేందుకు సిద్ధమయ్యారు.

స్వయంగా టిటిడి అటవీకార్మిక సంఘం గౌరవాధ్యక్షులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి ఆధ్వర్యంలో శనివారం నుంచి చేపట్టనున్న ఈ దీక్షలకు వివిధ రాజకీయపక్షాలు, కార్మికసంఘాలు, ప్రజాసంఘాలు పెద్దఎత్తున సంఘీభావం ప్రకటిస్తున్నాయి. తమకు న్యాయం జరగకుంటే చావుకైనా సిద్దమేనంటూ అటవీ కార్మిక యూనియన్ నాయకులు కె. సురేష్, బి. ఈశ్వర రెడ్డి, ఎ. పురుషోత్తం, బి. మునిక్రిష్ణయ్య, ఎ. కష్ణమూర్తి, ఆర్. విశ్వనాథం, వై.శ్రీనివాసులు వంటివారు నిరవధిక దీక్షకు పూను కుంటుండటం గమనార్హం.

మూడేళ్లుగా రిలే దీక్షలు చేపట్టినా చలనమేదీ?

ముఖ్యమంత్రి హామీ, టిటిడి బోర్డు తీర్మానం, కోర్టు ఆదేశాలు అమలుకై కార్మికులు చేపట్టిన దీక్షలు 56 నెలలగా (జగన్మోహన్ రెడ్డి పరిపాలనా కాలంలో 38 నెలలుగా) సాగుతోంది. మొత్తం 362 మంది కార్మికులు టిటిడి అటవీ విభాగంలో పనిచేస్తున్నప్పటికీ 30 సంవత్సరాల సర్వీసు కల్గిన సీనియర్లను పక్కన పెట్టి, 10 సంవత్సరాల బ్రేక్ ఆఫ్ సర్వీసు ఉన్న 162 మందిని మాత్రమే పర్మినెంటు చేయటం టిటిడి అధికారుల చిత్తశుద్ధికి నిదర్శనంగా నిలుస్తోంది. మిగిలిన 200 మంది సీనియర్లకు టైం స్కేలు కూడా ఇవ్వకుండా కార్పొరేషన్లో బలవంతంగా కలపడం శోచనీయం. వీటిని సిఐటియు ఆధ్వర్యంలో అటవీకార్మికుల యూనియన్ తరపున ప్రశ్నించడమే పాపమన్నట్లు వీరిపట్ల తీవ్ర వివక్షతో వ్యవహరించం గమనార్హం.

కార్మికులపై ' కరుణ ' చూపరా !

కార్మిక పక్షపాతినని చెప్పుకునే టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి బాధ్యతలు చేపట్టి 5 నెలలు కావస్తోంది. తన హయాంలో గతంలో చేసిన పాలకమండలి తీర్మానం అమలుకోసం 3 సంవత్సరాల 2 నెలలుగా రిలే దీక్షలు చేస్తున్న కార్మికుల గురించి పట్టించుకునే తీరిక ఛైర్మన్‌కు లేదా? అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఏళ్లతరబడి తమకు ఏనాటికైనా న్యాయం జరుగుతుందన్న నమ్మకంతో శ్రీవారికి ఇతోధిక సేవల్ని అందిస్తున్న ఈ 200 మందిలో 12 మంది కార్మికులు ఇప్పటికే ' మానసిక క్షోభతో మరణించారు. మరికొందరు వయసు మీద పడుతుండటంతో ...జీవితమంతా స్వామివారి సేవకే అంకితమైన తాము పర్మినెంటు కాలేకపోతున్నామని వ్యధకు గురవుతున్నారు. స్థానికుడినని, విశ్వసనీయతకు మారుపేరునని, కార్మికుల నిజమైన పక్షపాతినని చెప్పుకునే భూమన కరుణాకర్‌రెడ్డి ఇప్పటికైనా తమపై కరుణ చూపాలని కార్మికులు కోరుతున్నారు. అయితే ఉన్నతాధికారులైన ఐఎఎస్‌లు సైతం ...కోర్టు ఆదేశాలను అమలు చేయక పోగా ఈ పేద కార్మికులపై కోర్టులలో అప్పీలుకు వెళుతూ వెటకారం చేస్తుండటం పట్ల అటు కార్మిక, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కార్మికుల దీక్షలకు పెద్దఎత్తున సంఘీభావం ప్రకటిస్తుండటం గమనార్హం.



'లౌకిక' జనకవనం కవి 'సమ్మేళనం'

ప్రజాశక్తి - తిరుపతి సిటి

తిరుపతి వేమన విజ్ఞాన కేంద్రం, సాహితి స్రవంతి ఆధ్వర్యంలో వేమన విజ్ఞాన కేంద్రం నందు " లౌకిక జనకవనం " కవి సమ్మేళనం శుక్రవారం జరిగింది. ఆలూరి రాఘవశర్మ సమన్వయకర్త గా వ్యవహరించారు. ఇందులో నెమిలేటి కిట్టన్న, రాజేంద్ర ప్రసాద్, దూభగుంట రామకష్ణ , పల్లిపట్టు నాగరాజు, నడ్డి నారాయణ, మల్లారపు నాగార్జున, ముని లక్ష్మి, రోడ్డా సురేంద్ర , రవీంద్ర , మల్లేశ్వరరావ్ ,రెడ్డి ప్రసాద్, సోము ఉమాపతి, ఓ వెంకట రమణ తదితరులు రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని, విద్వేష భావాలపై సంధిచే అస్త్రాల కవితలు, స్వేచ్ఛ కు సంకెళ్ల నిర్బంధం రాజ్యాంగ ఉల్లంఘనపై అనేక కవితలు ,పాటలు ఆలపించారు.

రేపు తిరుపతికి షర్మిల రాక

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

నూతనంగా పిసిసి పగ్గాలు చేపట్టిన వైయస్ షర్మిల ఉమ్మడి చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఈనెల 28న ఆదివారం సమావేశం నిర్వహిస్తారని పిసిసి కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆదివారం తిరుపతి నగర పరిధిలోని రామతులసి కళ్యాణ మండపంలో కార్యకర్తలతో జరిగే విస్తతస్థాయి సమావేశానికి కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ఏఐసీసీ కార్యదర్శి జెడి శీలం, సి డబ్ల్యూ సి సభ్యులు రఘువీరారెడ్డి, కొప్పుల రాజు, ప్రత్యేక ఆహ్వానితులుగా సి డబ్ల్యూ సి శాశ్వత సభ్యులు గిడుగు రుద్రరాజు హాజరుకానున్నారు.

ఆటో కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక...

ప్రజాశక్తి-సూళ్లూరుపేట



సూళ్లూరుపేట సిఐటియు ఆఫీసులో తడ మండల ఆటో కార్మికుల సంఘం ఏర్పాటయ్యింది. ఎస్.కె.రియాజ్ టౌన్ శాఖ కార్యదర్శి అధ్యక్షత వహించారు.తిరుపతి జిల్లా ఆటో కార్మిక అధ్యక్షులు బివి. రమణయ్య హాజరయ్యారు. అధ్యక్షులుగా కే.రాజా, ఉపాధ్యక్షులుగా ఏ. వెంకటేశ్వర్లు, కే.చంద్ర, ప్రధాన కార్యదర్శిగా కే.లక్ష్మయ్య, సహాయ కార్యదర్శిగా డి. వెంకటరమణయ్య,ఎం.రాజేష్, కోశాధికారిగా చంద్రాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరే కాకుండా ఐదు మంది ఆటో కార్మికులని కమిటీ సభ్యులుగా నిర్ణయించారు. నేతలు కే.సాంబశివయ్య, సుబ్బారావు,పి.మనోహర్ పాల్గొన్నారు.

రామ్మూర్తి యాదవ్‌కు అభినందనలు

ప్రజాశక్తి–తిరుపతి(మంగళం):

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ కమిటీలో చంద్రగిరి నియోజకవర్గం సీనియర్ నాయకులు(శ్రీనివాస యాదవ్)రామ్మూర్తి యాదవ్ ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని కలిసి రామ్మూర్తి యాదవ్ ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

ఆతిథ్య సేవలకు 'యాప్'లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-తిరుపతి సిటి



హోటళ్లు, రెస్టారెంట్లు రంగాలకు సంబంధించిన యజమానులు, వినియోగదారులు, యాత్రికులు, మధ్యవర్తులకు సంబంధించి, సులభతరంగా వినియోగించుకునేలా ఇట్‌ప్రోఫౌండ్ సాఫ్ట్‌వేర్ సంస్థ 'ఈ హోటల్, ఈజీ పిఎంఎస్, డినీయాజీ' అనే మూడు కొత్త యాప్‌లను ఆవిష్కరించింది. స్థానిక ఓ ప్రయివేట్ హోటల్‌లో శుక్రవారం ఆ సంస్థ వ్యవస్థాపకులు, సిఈవో గవ్వాజి మోహన్‌కృష్ణ మాట్లాడుతూ తిరుపతిలో మొట్టమొదటిసారిగా ఎకో సిస్టమ్‌తో సర్వీసు అపార్టుమెంట్ నుంచి 5స్టార్ హోటళ్ల వరకు యాజమానులు, మధ్యవర్తులు, వినియోగదారులకు యాప్ కనెక్టివిటీని అందిస్తున్నామన్నారు. తిరుపతికి వచ్చే యాత్రికులకు మంచి సౌకర్యాలు అందించాలనే ఉద్దేశంతో అతిథ్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈ యాప్‌లు రూపొందించామన్నారు. డినీయాజీ యాప్ హోటల్‌లో దిగిన వారికి త్వరగా వారు అడిగిన ఆహారాన్ని అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈజీ పిఎంఎస్ యాప్ ద్వారా హోటల్‌లో, లాడ్జీ గదులకు వచ్చే యాత్రికులకు ఏయే హోటల్‌లో, ఏయే సౌకర్యాలు ఉన్నాయి, ఎంత ధరలో ఉన్నాయి తెలియజేస్తుందని, పైగా హోటల్ దిగిన తర్వాత అక్కడ సౌకర్యాల కల్పనపై ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే యాప్ ద్వారా నేరుగా యాజమాన్యానికి ఫిర్యాదు చేయవచ్చు. ఈ హోటల్ యాప్ ద్వారా సుదూర ప్రాంతాల నుంచి వెళ్లే ప్రయాణీకులు, వారు ప్రయాణించే మార్గంలో ఏయే హోటల్ ఉన్నాయి, అక్కడ ఎలాంటి ఆహార పదార్థాలు లభిస్తాయనే సమాచారం తెలుసుకోవచ్చు. ఈ కార్యక్రమంలో జి.దీపిక, జి.ధరణికృష్ణ, ఎ.శ్రీకాంత్, మాజీ ఎంఎల్‌ఏలు మోహన్, సుగుణమ్మ, మహిళా వర్శిటీ విసి రజనీ, బిజెపి నాయకులు భానుప్రకాష్‌రెడ్డి, హోటల్స్ యాజమానులు మబ్బు దేవనారాయణరెడ్డి, చిల్లీస్ అంజీ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన వాటిక పనుల తనిఖీ

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక శ్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేసిన మిషన్ల పనులు, రోడ్డు నిర్మాణ పనులను పురపాలక సంఘ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పుత్తూరు మంత్రి రోజా ఆదేశాల మేరకు పట్టణం లోని శ్మశాన వాటిక అభివృద్ధి పనులను పరిశీలించారు. శ్మశాన వాటికకు పక్కన వున్న వాగుకు ఇరువైపులా ముళ్ల పొదలను తొలగించి మొక్కలు నాటేందుకు అనువైన వాతావరణం కల్పించాలని డిఇకి సూచించారు. శ్మశాన వాటిక రోడ్డుకు ఇరువైపులా మట్టిని చదును చేసి రెడ్ సాయిల్‌తో కవర్ చేయాలని ఆదేశించారు. త్రీ ఫేజ్ కరెంట్‌ను యుద్ధ ప్రాతిపదికన కరెంట్ తీగలు అమర్చాలని ఏఇను ఆదేశించారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మంత్రి

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక వ్యవహారాలు, యువజన క్రీడా శాఖ మంత్రి ఆర్కే రోజా వడమాల పేట మండలం పత్తి పుత్తూరు పంచాయతీ ఇర్ల పాలెంలో తాగునీటి కోసం ఆరు లక్షల రూపాయలతో రోజా ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఏర్పాటు చేసిన ఆర్ఓ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, మహిళలు మంత్రి గజమాలతో ఘన స్వాగతం పలికి ఆహ్వానించారు. అనంతరం వైసిపి నాయకురాలు కమలమ్మ వారి గ్రామంలో రోజా కమలమ్మ ప్రొవిజన్ షాపుని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీకి సెర్ప్ ఉద్యోగుల వినతి

ప్రజాశక్తి- నారాయణవనం: ఎంపీ గురుమూర్తికి వైయస్సార్ కేపి ఉద్యోగులు జేఏసీ ఆదేశం మేరకు నారాయణవనం మండలం సత్యవేడు నియోజకవర్గం సెర్ప్ సిబ్బంది అందరూ కలిసి వివోఏలు మండల సమాఖ్య అకౌంటెంట్ కలిసి మెమోరాండం అందించారు. తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నారాయణవనం పిచ్చాటూరు , కెవిబిపురం పుత్తూరు సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ కృష్ణ సేవా సమితికి ఉత్తమ సేవా ప్రశంస

గూడూరు రూరల్: గూడూరు డివిజన్ పరిధిలో అనేక రకాల ప్రజాప్రయోగ విశిష్ట సేవలు అందించిన శ్రీకృష్ణ సేవా సమితికి ఉత్తమ ప్రశంస పత్రం లభించింది. శ్రీకృష్ణ సేవా సమితి అధ్యక్షులు బండి శ్యామసుందర రావు(మయూరి శ్యామ్ యాదవ్) కు శాసన సభ్యులు డాక్టర్ వెలగపల్లి వరప్రసాద్ రావు ఆర్డిఓ కిరణ్ కుమార్, డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్నారు.

ప్రభుత్వ భూమిలో స్థానికులు హల్ చల్

- పనులను అడ్డుకున్న తహశీల్దారు

ప్రజాశక్తి- రేణిగుంట : రేణిగుంట మండలం కరకంబాడి పంచాయతీ సర్వే నంబర్ 153 విస్తీర్ణం 40 ఎకరాల భూమిలో శుక్రవారం ఉదయం 7 గంటల సమయంలో స్థానికులు, పక్క జిల్లాల వారు దాదాపు 500 మంది గుడిసెలు వేశారు. సమాచారం అందుకున్న రేణిగుంట తహశీల్దారు ఉదయ సంతోష్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పోలీసుల సహకారంతో గుడిసెలను తొలగించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఉదయ్ సంతోష్ మాట్లాడుతూ మండల పరిధిలోని కరకంబాడి పంచాయతీలోని సర్వేనెంబర్ 153లో40 ఎకరాల ప్రభుత్వ భూమిలో స్థానికులు పక్క జిల్లాల వారు గుడిసెలు వేసుకొని ఆక్రమించు కున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. స్థానిక వీఆర్వోలు పక్క గ్రామ వీఆర్వోలను ఆర్ఐలను పంపించి ఆక్రమణలను అడ్డుకున్నామని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులతో పాటు దాదాపు 500 మంది ఉండడంతో అర్బన్, రూరల్ సీఐల సహకారంతో పనులు ఆపివేశామని తెలిపారు. ఇళ్ల స్థలాలు రాని అర్హులైన పేదవాళ్లు 90 రోజుల ఇంటి పథకం ద్వారా అప్లై చేసుకోవాలని తెలిపారు. అర్హులందరికీ ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ స్థలంలో ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. 153 సర్వే నెంబర్‌లోని 40 ఎకరాల స్థలంలో ప్రభుత్వ బోర్డును ఏర్పాటు చేస్తామని తెలిపారు.

పెత్తందారుల దౌర్జన్యాలు అరికట్టాలి

- పేరడం దళితులకు న్యాయం చేయాలి
- సిఐటియు నాయకుల డిమాండు

ప్రజాశక్తి -సత్యవేడు : పేరడంలో పెత్తందారుల దౌర్జన్యాలను అరికట్టి, దళితులకు న్యాయం చేయాలని కేవీపీఎస్ నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కెవిపిఎస్ కార్యాలయంలో బాధిత పేరడం దళితులతో ఆయన సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పేరడం గ్రామం దళిత వాడకు చెందిన గౌరీ కుటుంబం అనుభవంలో ఉన్న సాగు భూమిలోకి ఈనెల 19వ తేదీ గ్రామానికి చెందిన అగ్రకులస్తుల కొందరు దౌర్జన్యంగా జేసీబీతో ప్రవేశించి, సాగు చేసుకుంటున్న చెట్లను పెకిలించి ధ్వంసం చేశారని తెలిపారు. ఈ విషయమై తమకు న్యాయం చేయాలని కోరుతూ గౌరీ ఆమె భర్త రవి 20వ తేదీ స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని వివరించారు. అయితే ఫిర్యాదు తీసుకున్న పోలీసులు బాధ్యులపై కేసు నమోదు చేసి గౌరీ కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ దౌర్జన్యానికి పాల్పడిన ఆగ్రకులస్తులకు వత్తాసు పలుకుతూ వారిని కాపాడేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కేసు నమోదు చేసేందుకు పోలీసులు, రెవెన్యూ అధికారులు ఒకరిపై ఒకరు సాకులు చెప్పుకుంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలోని పలు గ్రామాల్లో దళితులపై జరుగుతున్న దౌర్జన్యాలు, అరాచకాలపై అధికారులు మెతక వైఖరి ప్రదర్శిస్తూ పెత్తందారులకు కొమ్ముకాస్తు, దళితులకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం అలుపుగుంట గ్రామంలో అరుంధతి వాడుకు చెందిన మంజుల భర్త వెంకటేశ్వర్లు వారి సమస్య పరిష్కారం కాకపోవడంతో అధికారులు చుట్టూ తిరుగుతున్నారని ఈ క్రమంలో సోమవారం దళితులు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద పెద్ద ఎత్తున పలు సమస్యలపై ధర్నా చేపట్టనున్నారు. అధికారులు ఇప్పటికైనా వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికైనా పోలీసు, రెవెన్యూ అధికారులు స్పందించి పలు గ్రామాల్లో భూ వివాదానికి సంబంధించి బాధితుల కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మంజుల, మురళి, మునస్వామి, కేశవులు, కిష్టయ్య, సెల్వం, రవి పాల్గొన్నారు.



కెవిపిఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న బాధిత రైతులు

ఐక్యంగా అభ్యర్థులను గెలిపించుకుందాం..

కార్యకర్తల సమావేశంలో ఎంపీ గురుమూర్తి

ప్రజాశక్తి- నారాయణవనం: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సత్యవేడు నియోజక వర్గ సమన్వయకర్త, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి కోరారు. గురు, శుక్ర వారాలలో నియోజక వర్గంలోని అన్నీ మండలాల్లో పర్యటించి వైసిపి నాయకులు, కార్యకర్తల తొలి ఆత్మీయ సమావేశం ఆ పార్టీ మండల కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఎంపీ గురుమూర్తి మాట్లా డుతూ సత్యవేడు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త గా తనను, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త గా కోనేటి ఆదిమూలం నియమించారని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతి ఎంపీ అభ్యర్థు లను భారీ మెజారిటీ తో గెలిపించాలని గురుమూర్తి పిలుపు నిచ్చారు.

సమావేశానికి ఆహ్వానం

శనివారం తిరుపతి పిఎల్ఆర్ కళ్యాణ మండపం లో సత్యవేడు నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహిస్తామని ఎంపీ గురుమూర్తి తెలిపారు. సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి హాజరవుతారని ఈ సమావేశానికి వైసిపి కార్యకర్తలు అందరూ హాజరు కావాలని కోరారు.

పిచ్చాటూరు: రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేయడమే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త, తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి కోరారు. గురు, శుక్ర వారాలలో నియోజకవర్గంలోని అన్నీ మండలాల్లో పర్యటించి వైసిపి నాయకులు, కార్యకర్తలు గ్రూపులు మరిచి అందరూ హాజరయ్యారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ సత్యవేడు నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త గా తనను, తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ సమన్వయకర్త గా కోనేటి ఆదిమూలంని నియమించారని వచ్చే ఎన్నికల్లో సత్యవేడు ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతి ఎంపీ అభ్యర్థులను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఎంపీ గురుమూర్తి రెండు రోజులు సత్యవేడు నియోజకవర్గ పర్యటన పార్టీ కేడర్ లో జోష్ నింపడంతో పాటు కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపింది. శనివారం తిరుపతిలో నిర్వహించనున్న సత్యవేడు నియోజక వర్గ సమావేశానికి పార్టీ కార్యకర్తలు, నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్య క్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు కే చలపతి రాజు, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయుడు సింగిల్ విండో అధ్యక్షుడు కే హరిచంద్ర రెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు రమేష్ రాజు సుబ్రమణ్యం రెడ్డి, స్థానిక సర్పంచ్ కేజి రోస్ రెడ్డి, పాల పద్మనాభం తోపోయ, మోహన్, ఎంపీటీసీలు సర్పంచులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ గురుమూర్తి

మేస్త్రీ వ్యవస్థను రద్దు చేయకపోతే ఉద్యమం: సిఐటియు

ప్రజాశక్తి-నాయుడుపేట : మున్సిపాల్టీలో మేస్త్రీ వ్యవస్థను రద్దు చేయకుంటే ఉద్యమం తప్పదని సిఐటియు నాయకులు హెచ్చరించారు. మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం శుక్రవారం నాయుడుపేటలోని స్థానిక వెదనపర్తి సుందర రామిరెడ్డి భవన్‌లో మైలారి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. సిఐటియు జిల్లా నాయకులు చాపల వెంకటేశ్వర్లు సేవకుల ముకుంద ఈ గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు చాపల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాయుడుపేట మున్సిపాలిటీలో మేస్త్రీల వ్యవస్థను రద్దు చేయకుండా మున్సిపాలిటీ పాలకవర్గం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు సచివాలయం సిబ్బంది ద్వారానే మస్టర్ వేయాలని వారి ద్వారనే పనులు చెప్పాలని డిమాండ్ చేశారు. కార్మికులను ఆప్కాస్ లో నమోదు చేయడంలో మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కార్మికులకు తక్షణం పాదరక్షలు యూనిఫామ్ నూనె ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలూ కేటాయించాలని ఆ దిశగా పాలకవర్గం కౌన్సిల్లో తీర్మానం చేయాలని ఆయన కోరారు. సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ కార్మికులు ఐక్యంగా పోరాటం చేయడమే శరణ్యమని సూచించారు. అనంతరం మున్సిపల్ కార్మికులు ఎనిమిది మందితో కన్వీనింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్ గా నెలవల మస్తానయ్య కమిటీ సభ్యులుగా మధు, చెంగయ్య శ్యామలమ్మ, నెలవల సుబ్రహ్మణ్యం మహాలక్ష్మమ్మ మైలారి శ్రీనివాసులు కర్ర లచ్చమ్మ లతో కమిటీని ఎన్నుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

క్రైం న్యూస్

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి

పలువురికి గాయాలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మండలంలో శనివారం చోటు చేసుకున్న వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

బొలెరో వ్యాన్ మోటార్ సైకిల్ ఢీకొని వ్యక్తి మృతి చెందగా మహిళ గాయాల పాలైన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు..రూరల్ మండలం పరమేశ్వర మండలం గ్రామానికి చెందిన డి లక్ష్మీపతి నాయుడు (70) ఆయన భార్య లక్ష్మీకాంతం మోటార్ సైకిల్ పై అన్న హాస్పిటల్‌కు బయలుదేరారు. స్థానిక పరమేశ్వర మంగళం వద్ద వెళుతుండగా వెళుతుండగా నగరి నుంచి పుత్తూరు వైపు వెళు తున్న బోలోరో వ్యాన్ ఢీకొనడంతో డి లక్ష్మీపతి అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన లక్ష్మీకాంతంను స్థానికులు పరిశీలించి పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతి చెందిన లక్ష్మీపతి నాయుడు మృతదేహానికి పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బస్సు, మోటార్ సైకిల్ ఢీకొని ఒకరు మృతి చెందగా మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. నారాయణవరం మండలం తుంబూరు దళితవాడకు చెందిన మురుగేష్ కుమారుడు ఎన్ వేలాయుధం (38) భీమన్ చెరువు దళితవాడకు చెందిన ఈశ్వర్ (48) మోటార్ సైకిల్ పై మునిరాజు కుప్పం దళితవాడలో ఫంక్షన్‌కు బయలుదేరారు. వేపగుంట క్రాస్‌ను సమీపిస్తుండగా నగరి నుంచి పుత్తూరు వైపు వెళుతున్న డిస్కం బస్సు మోటార్ సైకిల్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు పరిశీలించి పోలీసులకు సమాచారం అందించి వెంటనే తీవ్రంగా గాయపడిన వ్యక్తిని పుత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి 108 సహకారంతో తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి కారణమైన వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. మెరుగైన చికిత్స నిమిత్తం వారిని తిరుపతి రూయాస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతుండగా వేలాయుధం పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఈశ్వర్ చికిత్స పొందుతున్నాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. . బస్సు, కారు ఢీకొని మహిళ మృతి చెందగా, ఇద్దరు తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు మహారాష్ట్రకు చెందిన టూరిస్టు బస్సు రామేశ్వరం వెళు తుండగా తమిళనాడుకు చెందిన కారును వేపగుంట క్రాస్ మలుపు వద్ద ఢీకొంది. ఈ ప్రమాదంలో తులసి బాయ్ (55) మృతి చెందింది. మరో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని పుత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వా సుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రామిరెడ్డి పల్లెలో రంకేసిన కోడెగిత్తలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం, రామిరెడ్డి పల్లెలో రంకేసిన కోడిగిత్తలు.యువకుల జోరు తో జల్లికట్టు జోరుగా సాగింది. శుక్రవారం పోలీసు అంక్షలను బేఖాతారు చేస్తూ కోడె గిత్తల పరుష పందేలు అంగరంగ వైభవంగా జరిగాయి. మండలం నుండే కాకుండా చుట్టుపక్కల మండలాలు, జిల్లాల నుండి వచ్చిన యువత గుంపులు గుంపులుగా చేరి వాటికి కట్టిన నగదు పలకలను చేజికిచ్చేందుకు పోటీపడ్డారు.

వాడవాడలా త్రివర్ణ పతాక రెపరెపలు

ప్రజాశక్తి - చిన్నగొట్టిగల్లు: 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో శుక్రవారం జాతీయ జెండా ఎగురవేసి జెండా వందనం స్వీకరించారు. ఎంపిడీఓ దేవేంద్ర బాబు, ఎంపిపి బాలం యుగంధర్ రెడ్డి, సర్పంచులు మనోహర్, దేవ ప్రసాద్, భూపాల్, సింహాల మోహన్, ఎస్ఐ హేమాద్రి వారి వారి కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనరు కొండా రెడ్డి, బావాజి , అన్వర్, కదీర్, పాళెం నరసింహారెడ్డి, సిబ్బంది కల్పన, సీనియర్ అసిస్టెంట్ , యుగేష్, శ్రీరాములు పాల్గొన్నారు.



నాయుడుపేటలో రక్తదానం శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

నాయుడుపేట: 75 వ గణతంత్ర దినోత్సవాన్ని ప్రోత్సహించుకుని నాయుడుపేట పి ఎమ్ ఆర్ కాలేజీల అధినేత తంబిరెడ్డి. మనోహర్ రెడ్డి ఆయన విద్యార్థులచే వేమ డిగ్రీ కాలేజి లో చచ్చేంతంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సూళ్లూరుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ముఖ్యఅతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయుడుపేట మండల కన్వీనర్ తంబిరెడ్డి. సుబ్రహ్మణ్యం రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కట్టకం. దీపిక,కామిరెడ్డి, రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు, 24 వ వార్డు కౌన్సిలర్ దారా రవి, నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వైసీపీ పార్టీ నాయకులు కౌన్సిలర్లు పాల్గొన్నారు.


బుచ్చినాయుడు కండ్రిగ: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ వెంకట నరసింహ తన సిబ్బందితో 25వ గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగరవేశారు. తహశీల్దారు కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దారు చంద్రబాబు నాయుడు, ఎంఇవో కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్, ముని సుబ్రహ్మణ్యంలో, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సాయి లహరి, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రతి పంచాయతీలోనూ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణయ్య పల్లమాల ప్రధానోపాధ్యాయులు నెలవాయి ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్ జెండా ఎగురవేశారు. అనంతరం పిల్లలకు చాక్లెట్లు పంచిపెట్టి ఆటలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. 28 పంచాయతీల సర్పంచులు త్రివర్ణ పతాకం ఎగరవేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, ఎంపీడీవో, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

రేణిగుంట : విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు జూలియన్ రాజు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని రైల్వే స్టేషన్‌లోని గాంధీ కస్తూరిబాయ్ విగ్రహాలకు జూలియన్ రాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ ముఖ్య సలహాదారుడు సంజీవరాయప్ప జాతీయ జెండాని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కో- ఆప్షన్ సభ్యులు ఆసన్ సాహెబ్, రైల్వే విశ్రాంత ఉద్యోగులు గుమ్మడి జయంత్ కుమార్, రాజేంద్ర, అప్పరెడ్డి, రవి, చెంచు, మనీ, తిమ్మారెడ్డి, షరీఫ్ రంగయ్య పాల్గొన్నారు.

నారాయణవనం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ సొరకాయలు, ఎంపీపీ దివాకర్ రెడ్డి, జెడ్పిటిసి కోనేటి సుమన్ కుమార్, ఛైర్మన్ సుబ్రహ్మణ్యం, డిసిసి డైరెక్టర్ ఊరప్ప, సర్పంచులు, విద్యార్థులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్డీవో కిరణ్ కుమార్ , ఎమ్మెల్యే వరప్రసాద్ రావు పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆర్డీవో కిరణ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీవో తో పాటు ఎమ్మెల్యే వరప్రసాద్ రావు ,డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ వేడుకల్లో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు , తహశీల్దార్ లీలారాణి ,సిఐలు పాపారావు ,వెంకటేశ్వర్లు ,పలు శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు. డిఎస్పీ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ , వ్యవసాయ శాఖ , పంచాయతీ రాజ్ , ఆర్డీవో , అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఎగురవేశారు. టీడీపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు. గూడూరు సిపిఎం కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, బి.వి రమణయ్య , సురేష్, అడపాల ప్రసాద్, టి.వెంకట రామిరెడ్డి, పామంజి మణి, చంద్రయ్య, ఎంబెటి చంద్రయ్య, కోటి , రమేష్ పాల్గొన్నారు.

ఓజిలి : గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల పరిధిలోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. తహశీల్దారు శివరామసుబ్బయ్య , ఎంపీడీవో వీ రజనీకాంత్ , ఎస్ఐ దారం ఆదిలక్ష్మి , ఎంఈఓ శైలజ , పంచాయతీ సెక్రెటరీ సిరాజ్ , సహకార సంఘం అధ్యక్షురాలు ఉచ్చూరు శోభారాణి , ఉపసర్పంచ్ ముమ్మడి సుబ్బారావు యాదవ్ జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డి మోహన్ , పంచాయతీ కార్యదర్శులు , వీఆర్వోలు , సచివాలయం , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఉత్తమ అవార్డు అందుకుంటున్న ఏపీవో సుకన్య

ఏపీవో సుకన్యకు ఉత్తమ అవార్డు

నారాయణవనం ఏపీవో సుకన్య ఉత్తమ అవార్డును అందుకున్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని కలెక్టర్ వెంకటరమణారెడ్డి ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. రెవెన్యూశాఖలో ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా అధికారులు నారాయణవనం తహశీల్దారు ప్రమీల ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. ఈ క్రమంలో జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జాయింట్ కలెక్టర్ బన్సల్ చేతుల మీదుగా తహశీల్దారు ప్రమీల ప్రశంసాపత్రం అందుకున్నారు.ఈ నేపథ్యంలో ఉత్తమ అవార్డు అందుకున్న తహశీల్దారు ప్రమీలకు స్థానిక రెవెన్యూ అధికారులు, పలువురు సిబ్బంది అభినందనలు తెలిపారు.

వరదయ్యపాలెం: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ముందు సచివాలయ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించి చాక్లెట్లను పంచిపెట్టారు. చెన్నవరి పాలెం మండల పరిషత్ పాఠశాలలో ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల క్రీడలు నిర్వహించి బహుమతులు అందించారు. అనంతరం డైనమిక్ సిటిజన్ ఫొరం వారు బస్టాండ్ ఆవరణలో జెండా ఎగర వేసి చాక్లెట్లను పంచిపెట్టారు.

ఎంపీడీఓకి ఉత్తమ అవార్డు

పిచ్చాటూరు: పిచ్చాటూరు ఎంపీడీఓ శ్రీనివాసులును జిల్లా ఉత్తమ అవార్డు వరించింది. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుపతి పరేడ్ గ్రౌండ్ లో కలెక్టర్ వెంకట్ రమణ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఎంపీడీఓ శ్రీనివాసులుకు ఉత్తమ అవార్డు రావడం పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు మీడియా మిత్రులు శుభాకాంక్షలు తెలిపారు.

శ్రీకాళహస్తి: గణతంత్ర దినోత్సవ వేడుకలు పట్టణ వ్యాప్తంగా శు క్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బిక్షాల గాలిగోపురం వద్ద ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అంజూరు శీనివాసులు ఆధ్వర్యంలో, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో టూటౌన్ సీఐ మల్లికార్జున ఆధ్వర్యంలో, రాధా రంగా మిత్రమండలి నియోజకవర్గ అధ్యక్షుడు సిద్దులు ప్రసాద్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. స్కూల్లో జనార్ధన్ పవర్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

గూడూరు రూరల్: గూడూరు జనసేన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను జనసేన, టీడీపీ పివోసి కె.మోహన్, పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్ కుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విజయ్, వెంకటేశ్వర్లు, రఘు, సాయి, విష్ణు,వంశీ, పాల్ రాజ్,కుమార్, అవినాష్,వసంత్,శివ, సనత్,సంతోష్, వెంకటేష్, చిన్నహరి, ఈశ్వర్,పవన్, మహేష్, లీగల్ సెల్ సుమన్,వారిస్ పాల్గొన్నారు.

ఏర్పేడు : మేర్లపాక గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాలలో, సచివాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు సర్పంచ్ కే గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు చిన్న చిన్న బహుమతులు అందించారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు.



ప్రశంసాపత్రం అందుకుంటున్న గూడూరు రూరల్ ఎస్ఐ

గూడూరు రూరల్ ఎస్ఐ కి ప్రశంసాపత్రం

గూడూరు టౌన్ : గూడూరు రూరల్ ఎస్ఐ మనోజ్ కుమార్ కీ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వెంకట రమణ రెడ్డి, జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందచేశారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్. ఐ మనోజ్ కుమార్ మాట్లాడుతూ ఈ అవార్డ్ రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మరింత బాధ్యత పెరిగిందన్నారు. అనంతరం ప్రజలు, అధికారులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్ష లు తెలిపారు. గూడూరు దర్గా ఆవరణలో కమిటీ గౌరవ అధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో మగ్దూం మొహిద్దీన్, అన్వర్ బాష, కలేషా,అబ్దుల్ రహీం, అప్సర, కరీముల్లా , ఇలియాజ్ అహ్మద్, రెహమాన్ ,షాన వాజ్, అబ్దుల్ రహీం, తదితరులు పాల్గొన్నారు.

దొరవారిసత్రం: దొరవారిసత్రం పిహెచ్‌సి వైద్యాధికారి చైతన్య ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించి త్రివర్ణ పతాకం ఎగురవేశారు. ఆరోగ్య సిబ్బందికి పలు రకాల ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన అభ్యర్థులకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం, ఎంపీడీవో, పోలీస్ స్టేషన్, కస్తూర్బా గాంధీ విద్యాలయం, ఏకొల్లు ఉన్నత పాఠశాలతో పాటు, గ్రామ సచివాలయాలు, ప్రాథమిక పాఠశాలలో త్రివర్ణ పతాకం ఎగురవేసి గణతంత్ర వేడుకను ఘనంగా నిర్వహించారు. పీహెచ్‌సిలో కార్యక్రమానికి సిహెచ్ఓ సంపూర్ణమ్మ, పిహెచ్ఎన్ పద్మావతి, హెల్త్ సూపరువైజర్స్ మైథిలి, గోపి కిరణ్, ఎంఎల్ హెచ్‌పిలు, ఏఎన్ఎమ్స్, హెల్త్ అసిస్టెంట్స్, ఎల్ టి, ఆప్తమాలజిస్ట్, ఫార్మసిస్ట్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మయూరి శ్యామ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ సభ్యులు అధ్యక్షులు మురళి రెడ్డి , ఉపాధ్యక్షులు అర్.వి రావు కోశాధికారి రామ్మోహన్ , పాఠశాల సమితి కార్యదర్శి మురళీకృష్ణ, సహకార దర్శి ఏస్.ఎల్.వి ప్రసాద్ , కోశాధికారి వెంకట రమణయ్య , సభ్యులు రవిచంద్ర రెడ్డి , సనత్ కుమార్ రెడ్డి , సుబ్బారావు పాల్గొన్నారు.

సత్యవేడు: సిఐటియు కార్యాలయంలో సిఐటియు నాయకులు రమేష్ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు మురళి, మునస్వామి, కిష్టయ్య, సెల్వం, తిరుమలై పాల్గొన్నారు .

శ్రీకాళహస్తి రూరల్: భారత సమైక్యతను కాపాడటానికి ప్రతి పౌరుడు ముందుకు రావాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీ.ఎం.వీ కండ్రిగ గ్రామ సచివాలయంలో శుక్రవారం గణతంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వలంటీర్లు చామంతి, బిందు, నాగమణి, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

కేవిబిపురం: కెవిబి పురం మండల కేంద్రంలో గల భారత్ గ్యాస్ ఆఫీస్, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో వైసిపి సీనియర్ నాయకులు రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ డైరెక్టర్ తెరణి ధనంజేయులు రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జయరామిరెడ్డి , చెంచయ్య శెట్టి ,మాజీ సర్పంచ్ శివప్రసాద్ వర్మ ,ఎంపీటీసీ మోహన్ నాయుడు ,మాజీ ఎంపీటీసీ కృష్ణయ్య ,బాబురెడ్డి , ఖాదర్ బాషా , ఆనంద్ రెడ్డి గోవిందస్వామి రెడ్డి ప్రవీణ్ కుమార్ లోకనాదం , భారత్ గ్యాస్ సిబ్బంది, పెట్రోల్ బంక్ సిబ్బంది పాల్గొన్నారు.



అవార్డు స్వీకరిస్తున్న బిఆర్ అంబేద్కర్ కాసాగార్డెన్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభావతి

ప్రభావతికి ఉత్తమ సేవా పురస్కారం

శ్రీకాళహస్తి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాసాగార్డెన్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ ప్రభావతి ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. భారత 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తిరుపతిలో జిల్లా కలెక్టర్ వెంకటరమణా రెడ్డి శుక్రవారం ఆమెకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. ప్రభావతికి అవార్డు రావడం పట్ల సహచర అధ్యాపకులు, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

సర్వేయర్ సూర్యనారాయణకు ఉత్తమ సేవా పురస్కారం

పెళ్లకూరు: పెళ్లకూరు మండలంలోని చావాలి గ్రామ సచివాలయ సర్వేర్ నేరిపాక సూర్యనారాయణకు తమ వృత్తిలో ఉత్తమ సేవలు అందించినందుకు కలెక్టర్ వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం అత్యున్నత సేవా పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా పెళ్లకూరు మండల రెవెన్యూ అధికారి ఎస్ రామయ్య, తనతోటి సహ ఉద్యోగులు, వీఆర్వోలు, వీఆర్ఏలు, ఆఫీసు సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఉపాధ్యాయురాలికి ఉత్తమ అవార్డు

పుత్తూరుటౌన్ : గణతంత్ర దినోత్సవ సందర్భంగా చిత్తూరులో జరిగిన కార్యక్రమంలో వివిధ శాఖలలో తమ విధి నిర్వహణలో ప్రతిభ చూపిన వారందరికి కలెక్టర్ ప్రశంసా పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖలో విధి నిర్వహణలో తమ బాధ్యతలను సక్రమంగా నిర్వహించి, విద్యార్థుల భవిష్యత్తుకు ఉత్తమ విలువలతో కూడిన విద్యను బోధించినందుకు చిత్తూరు జిల్లా నింద్ర మండలంలోని నింద్ర జడ్పీ హైస్కూల్‌లో ఎస్ఏ , బయాలజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు సి సుమిత్రారెడ్డిని ఉత్తమ ఉపాధ్యాయు రాలుగా ఎంపిక చేసి ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా సుమిత్రారెడ్డికి ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.